హాల్ టికెట్ నం.

D

ప్రశ్నాపత్రం క్రమ సంఖ్య **11138884**

# VRO 2012 – అబ్జెక్టివ్ టైపు వ్రాత పరీక్ష

## Booklet Code : D

ప్రశ్నల సంఖ్య : 100

గరిష్ఠ మార్కులు : 100

కాలపరిమితి : 2 గంటలు

### అభ్యర్థులకు సూచనలు

1. ఇది ప్రశ్నాపత్రం మాత్రమే, ఆప్టికల్ మార్క్ రీడర్ (OMR) జవాబుల పత్రాన్ని మీకు విడిగా ఇస్తారు.
2. అభ్యర్థులు OMR జవాబు పత్రంలో కేటాయించిన స్థలంలో మాత్రమే హాల్ టికెట్ నెంబరు వ్రాసి, కేటాయించిన స్థలంలో సంతకం చేయాలి. తర్వాత మీరు మీ హాలు ఇన్విజిలేటర్‌తో OMR జవాబు పత్రంలో కేటాయించిన స్థలంలో సంతకం చేయించుకోవాలి.
3. అన్ని సమాధానాలను OMR జవాబు పత్రం మీద బ్లాక్ బాల్ పాయింట్ పెన్‌తో మాత్రమే వృత్తాలలో నింపవలెను.
4. ప్రశ్నాపత్రం పుస్తకము సీల్‌ను మీరు తొలగించిన వెంటనే తప్పనిసరిగా ఈ క్రింది విషయాలను సరి చూసుకోవాలి :
   (ఎ) ప్రతి పేపర్ మీద ఒకటే బుక్‌లెట్ కోడ్ (A/B/C/D).
   (బి) ప్రశ్నల క్రమసంఖ్య
   (సి) పేజీల సంఖ్య
   (డి) సరైన ముద్రణ మొ||
   వీటిలో ఏదైనా తప్పు ఉన్నట్లయితే మీరు దయచేసి మీ ఇన్విజిలేటర్‌కు ఫిర్యాదు చేసి అదే సెట్‌కోడ్ ఉన్న వేరే ప్రశ్నా పత్రాన్ని మార్చి తీసుకోండి.
5. ప్రతి సరి అయిన సమాధానికి ఒక మార్క్ కేటాయించబడును. నెగెటివ్ మార్కింగ్ లేదు.
6. కాలిక్యులేటర్స్, గణిత/లాగ్-టేబుల్స్, మొబైల్స్, బ్లూటూత్ పరికరాలు గాని లేదా ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరములను పరీక్ష హాలులోనికి అనుమతించబడవు.
7. రఫ్ వర్క్‌ను ప్రశ్నాపత్రంలో కేటాయించిన స్థలంలో మాత్రమే చేయాలి. వేరే ఎక్కడా చేయరాదు.
8. ప్రశ్నా పత్రంలో ఏ కాగితాన్ని గానీ, కాగితంలో భాగాన్ని గానీ మరియు OMR పత్రాన్నిగాని నలపటం, తీసేయటం మరియు చించటం లాంటివి చేయరాదు.
9. ఏ అభ్యర్థి అయినా కాపీ కొట్టడానికి ప్రయత్నించినట్లయితే వారు నియామకానికి అనర్హులు అవుతారు.
10. పరీక్షా హాలులో అభ్యర్థులు పరీక్ష పూర్తి అయ్యే వరకు (2 గంటలు) ఉండవలెను. పరీక్ష మధ్యలో ఎట్టి పరిస్థితులలోనూ బయటకు పంపబడరు.
11. OMR జవాబు పత్రాన్ని తిరిగి ఇన్విజిలేటర్‌కు ఇవ్వవలెను. ప్రశ్నా పత్రాన్ని అభ్యర్థి తనతోపాటు తీసుకొని వెళ్ళవచ్చును.
12. ఈ ప్రశ్నా పత్రంలో 100 ప్రశ్నలు ఉంటాయి.
13. ఈ ప్రశ్నా పత్రంలో మొత్తం పేజీల సంఖ్య 16.

SEAL

D

SEAL

Rough Work

D

గమనిక :

(i) దిగువ ఇచ్చిన ప్రతి ప్రశ్నకు సరియైన సమాధానమును ఎన్నుకొని దానిని సూచించే అంకె 1 లేక 2 లేక 3 లేక 4 వేరుగా ఇచ్చిన OMR సమాధాన పత్రములో ప్రశ్నకు సంబంధించిన సంఖ్యగల వృత్తాలను బ్లాక్ బాల్ పాయింట్ పెన్‌తో నింపవలెను.

---

## జనరల్ స్టడీస్

1. మానవుడు మొట్ట మొదటిసారిగా చంద్రుడు మీద కాలు మోపిన సంవత్సరం ఏది?
(1) 1961 (2) 1965 (3) 1969 (4) 1971

---

2. శూన్యంలో కాంతి వేగము
(1) 330 మీ./సెకను (2) 330 సెం.మీ./సెకను
(3) $3\times10^{10}$ మీ./సెకను (4) $3\times10^{8}$ మీ./సెకను

---

3. టేప్ రికార్డర్ ద్వారా ధ్వనిని ఏ రూపంలో రికార్డ్ చేస్తారు?
(1) ఎలక్ట్రిక్ శక్తి (2) అయస్కాంత క్షేత్రం
(3) చర నిరోధకం (4) టేపుల మీద ధ్వని తరంగాలు

---

4. మానవుని సామాన్య శరీర ఉష్ణోగ్రత సెంటీగ్రేడ్ మరియు ఫారెన్ హీట్ కొలమానాలలో వరుసగా
(1) 99·4; 37·9 (2) 98·4; 36·9 (3) 36·9; 98·4 (4) 37·9; 99·4

---

5. ఒకే పరమాణు సంఖ్య వేరు వేరు ద్రవ్యరాశి సంఖ్యగల ఒకే మూలక పరమాణులను ఏమంటారు?
(1) ఐసోబారులు (2) ఐసోటోనులు
(3) ఐసోమరులు (4) ఐసోటోపులు

---

6. బీడు భూములను సస్యశ్యామలం చేసేందుకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఏ పథకాన్ని ప్రవేశపెట్టింది?
(1) ఇందిరా క్రాంతి పథకం (2) ఇందిరా ప్రభ పథకం
(3) ఇందిరమ్మ పథకం (4) రాజీవ్ పథకం

---

**Rough Work**

7. ఆంధ్ర ప్రదేశ్ ప్రస్తుత వ్యవసాయ శాఖా మంత్రి ఎవరు?

(1) గౌ|| శ్రీ దామోదర్ రాజనరసింహ (2) గౌ|| శ్రీ రఘువీరా రెడ్డి
(3) గౌ|| శ్రీ వివేకానంద రెడ్డి (4) గౌ|| శ్రీ రాజశేఖర్ రెడ్డి

---

8. గ్రామ సభ విధులను నిర్దేశించేది ఏది?

(1) జిల్లా పరిషత్ (2) లోక్ సభ
(3) ప్రజలు (4) రాష్ట్ర శాసనసభ

---

9. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో శ్రీకారం చుట్టిన పథకం ఏది?

(1) రాజీవ్ యువ కిరణాలు (2) రాజీవ్ ఉద్యోగశ్రీ
(3) రాజీవ్ ఉద్యోగ కిరణాలు (4) రాజీవ్ యువశక్తి

---

10. ఈ క్రింది నదులలో వరహా పర్వతాలలో పుట్టినది ఏది?

(1) తుంగభద్ర (2) గోదావరి
(3) కృష్ణ (4) గంగ

---

11. ఈ క్రింది వాటిలో పొడవైన బ్యారేజీ ఏది?

(1) ప్రకాశం బ్యారేజీ (2) సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ
(3) గొట్ట బ్యారేజీ (4) పోచంపాడు బ్యారేజీ

---

12. క్షీర విప్లవానికి శ్రీకారం చుడుతూ పశుక్రాంతి పథకాన్ని ప్రారంభించినవారు ఎవరు?

(1) గౌ|| శ్రీ వై.ఎస్. రాజశేఖర రెడ్డి (2) గౌ|| శ్రీ నారా చంద్రబాబు నాయుడు
(3) గౌ|| శ్రీమతి సోనియా గాంధీ (4) గౌ|| శ్రీ రాజీవ్ గాంధీ

---

13. మన రాష్ట్రంలో ఏ జిల్లాలో అన్నమయ్య రిజర్వాయర్ ఉంది?

(1) చిత్తూరు (2) కడప
(3) అనంతపురం (4) కర్నూలు

---

14. పులికాట్ సరస్సు ఏ జిల్లాలో ఉన్నది?

(1) పశ్చిమ గోదావరి (2) కృష్ణా
(3) ప్రకాశం (4) నెల్లూరు

---

**Rough Work**

15. వ్యవసాయ అవసరాలకోసం మొట్టమొదటసారిగా నదులపై ఆనకట్టలు నిర్మించింది ఎవరు?

(1) ద్రావిడులు (2) ఆర్యులు (3) గ్రీకులు (4) పైవేదికాదు

---

16. ఏ రాష్ట్రములో గ్రామ సభకు పంచాయితీ సభ్యుల్ని రీకాల్ చేసే అధికారాన్ని ఇచ్చారు?

(1) మధ్య ప్రదేశ్ (2) ఒరిస్సా (3) ఆంధ్ర ప్రదేశ్ (4) కర్ణాటక

---

17. నైరుతి ఋతుపవనాల వల్ల అత్యధిక వర్షపాతం పొందే ప్రాంతం ఏది?

(1) ఉత్తర ఆంధ్ర ప్రాంతం (2) తెలంగాణ ప్రాంతం

(3) రాయలసీమ ప్రాంతం (4) దక్షిణ కోస్తా ప్రాంతం

---

18. దిగుడు బావుల ద్వారా సాధారణంగా ఏ వ్యాధి వ్యాపిస్తుంది?

(1) నారికురుపు వ్యాధి (2) మలేరియా

(3) టైఫాయిడ్ (4) కలరా

---

19. పశువులలో వచ్చే "ఫుట్ మరియు మౌత్" వ్యాధి దేనివల్ల వస్తుంది?

(1) బ్యాక్టీరియా (2) వైరస్

(3) శిలీంధ్రం (4) దోమ

---

20. సెల్ఫ్ హెల్ప్ గ్రూపు మహిళలకు పెన్షన్ సౌకర్యం ఏ పథకం క్రింద కల్పించబడింది?

(1) ఇందిరమ్మ పథకం (2) వై.ఎస్.ఆర్. అభయ హస్తం

(3) సోనియా అభయ హస్తం (4) ఇందిర ప్రభ

---

21. గోబర్ గ్యాసులో ముఖ్యంగా ఉండే వాయువు ఏది?

(1) కార్బన్‌డయాక్సైడ్ (2) మీథేన్

(3) ఎసిటలీన్ (4) ఇథలీన్

---

22. అడవులలో గిరిజనులు చేసే వ్యవసాయమును ఏమని పిలుస్తారు?

(1) డ్రిప్ ఇరిగేషన్ (2) పంట మార్పిడి వ్యవసాయం

(3) బీడు వ్యవసాయం (4) పోడు వ్యవసాయం

---

23. పినాకిని నదికి మరొక పేరు ఏది?

(1) గోదావరి (2) కావేరి

(3) కృష్ణా (4) పెన్నా

---

Rough Work

24. గ్రామంలో రేషన్ కార్డు పొందుటకు ఈ క్రింది వానిలో ఎవరికి దరఖాస్తు చేసుకోవాలి?
(1) మండలాధ్యక్షుడు (2) మండల తాహాశీల్దారు
(3) పంచాయతీ అధ్యక్షుడు (4) వీరెవరూ కాదు

25. గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎంత జరిమానా విధించవచ్చు?
(1) రూ.1000 (2) రూ.100 (3) రూ.500 (4) రూ.300

26. ఈ క్రిందివానిలో కృత్రిమ ఎరువు ఏది?
(1) వేరుశనగ పిండి (2) యూరియా
(3) వెర్మి కంపోస్ట్ (4) ఆముదం పిండి

27. పావలా వడ్డీ అనగా ఎంత శాతం వడ్డీ?
(1) 3% (2) 4% (3) 6% (4) 9%

28. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో జలయజ్ఞం ఫలాలను పొలాల వరకు తీసుకువెళ్ళిన తొలి ప్రాజెక్టు ఏది?
(1) వెలిగొండ (2) పులిచింతల
(3) సూరంపాలెం (4) ప్రాణహిత-చేవెళ్ల

29. సంవత్సరములో ఏ పంట సీజనును రబీ సీజను అంటారు?
(1) సెప్టెంబరు నుండి డిసెంబరు వరకు (2) డిసెంబరు నుండి ఏప్రియల్ వరకు
(3) ఆగస్టు నుండి నవంబరు వరకు (4) జూన్ నుండి సెప్టెంబరు వరకు

30. అగ్ని ప్రమాదాలు నివారించడానికి ఉపయోగించే వాయువు ఏది?
(1) ఆక్సిజన్ (2) కార్బన్ డై ఆక్సైడ్
(3) నైట్రిక్ ఆక్సైడ్ (4) కార్బన్ మోనాక్సైడ్

31. స్త్రీలకు పంచాయతీలలో ఎంత రిజర్వేషన్ ఉంది?
(1) ½ వంతు (2) ⅓ వంతు (3) ⅔ వంతు (4) ¼ వంతు

32. ఆంధ్ర ప్రదేశ్‌లో ఏ సంవత్సరములో మండల పరిషత్తులు ఏర్పాటు చేశారు?
(1) 1984 (2) 1985 (3) 1986 (4) 1956

**Rough Work**

33. ఒక ఎకరానికి ఎన్ని చదరపు గజములు?
(1) 4800 (2) 4840 (3) 8440 (4) 4440

34. రాష్ట్రంలో పాడి పరిశ్రమలో ప్రథమ స్థానంలో ఉన్న జిల్లా ఏది?
(1) కృష్ణా (2) చిత్తూరు
(3) కరీంనగర్ (4) అదిలాబాద్

35. ఏ పథకం ద్వారా ఎటువంటి ఆధారం లేని మహిళలకు, అనాధ మహిళలకు, వితంతువులకు ఆధారం కల్పిస్తారు?
(1) ఆరోగ్యవరం (2) ఆర్.సి.హెచ్.
(3) స్వావలంబన్ (4) స్వధార

36. స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో మొదటి సాధారణ ఎన్నికలు జరిగిన సంవత్సరం ఏది?
(1) 1949 (2) 1947 (3) 1951 (4) 1952

37. స్టెయిన్‌లెస్ స్టీల్ అనేది దేని యొక్క మిశ్రమ లోహము?
(1) ఇనుము, కార్బన్ మరియు నికెల్ (2) ఇనుము మరియు మాంగనీస్
(3) ఇనుము, క్రోమియమ్ మరియు జింక్ (4) ఇనుము, క్రోమియమ్ మరియు నికెల్

38. భారత-చైనా దేశాల మధ్య యుద్ధం జరిగిన సంవత్సరం ఏది?
(1) 1959 (2) 1965 (3) 1962 (4) 1956

39. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆదాయాన్ని అంచనా వేయడానికి ప్రస్తుతం ఏ పద్ధతిని పాటిస్తున్నారు?
(1) ఉత్పత్తి పద్ధతి (2) ఉత్పాదకాల పద్ధతి
(3) న్యాయ పద్ధతి (4) ఆదాయ పద్ధతి

40. నాటికల్ మైల్ అనే ప్రమాణాన్ని దేనికి ఉపయోగిస్తారు?
(1) ఆస్ట్రానమీ (2) నావిగేషన్
(3) రోడ్‌మైల్ (4) దేశము యొక్క సరిహద్దులు కొలవడానికి

41. రెండు కంపన జనకాల నుండి ఒకే పౌనఃపున్యం మరియు ఒకే కంపన పరిమితులతో వున్న తరంగాల అధ్యారోహణ జరగడం వలన ఏర్పడే భౌతిక ప్రభావాన్ని ఏమంటారు?
(1) వక్రీభవనము (2) వ్యతికరణము
(3) వివర్తనము (4) పరావర్తనము

**Rough Work**

42. కుండలను తయారుచేయడం ఏ యుగంలో ప్రారంభమైంది?
(1) ప్రాచీన శిలా యుగం (2) మధ్య శిలా యుగం
(3) నవీన శిలా యుగం (4) తామ్ర శిలా యుగం

43. లక్ష దీవుల రాజధాని ఏది?
(1) చండీఘర్ (2) కవరత్తి
(3) సిల్వస్సా (4) దమన్

44. మహాభారతం యొక్క అసలు పేరు ఏమిటి?
(1) వ్యాసగీతం (2) బ్రహ్మ సంహిత
(3) జయ సంహిత (4) బృహత్కథ

45. భారతదేశపు భూ సరిహద్దు పొడవు ఎంత?
(1) 15150 కి.మీ. (2) 15005 కి.మీ. (3) 15200 కి.మీ. (4) 14950 కి.మీ.

46. ఈ క్రింది వాటిలో భారత-పాకిస్తాన్ దేశాలను వేరు చేస్తున్న రేఖ ఏది?
(1) మెక్‌మోహన్ రేఖ (2) డ్యురాండ్ రేఖ
(3) రాడ్ క్లిఫ్ రేఖ (4) 34° ఉత్తర అక్షాంశ రేఖ

47. వార్షిక ఆదాయ ప్రాతిపదికన గ్రామ పంచాయతీలు ఎన్ని రకాలు?
(1) 3 (2) 2 (3) 4 (4) 5

48. ఈ క్రింది వాటిలో వేడిమికి అతి త్వరగా నశించిపోయే విటమిన్ ఏది?
(1) E (2) B (3) C (4) D

49. మానవ శరీరంలో ఉష్ణోగ్రత క్రమతా కేంద్రం అని దేనిని అంటారు?
(1) పీనియల్ (2) హైపోథలామస్
(3) థైరాయిడ్ (4) పిట్యూటరీ

50. గురుత్వత్వరణము (g) ధ్రువాల దగ్గర
(1) అత్యధికము (2) అత్యల్పము (3) మార్పు ఉండదు (4) సున్న

**Rough Work**

D

51. సాధారణ పెరుగుదలకు, ప్రత్యుత్పత్తికి మరియు జీవనకాలం అధికం కావడానికి అవసరమైన మూలకం ఏది?
(1) మాంగనీస్ (2) అయోడిన్
(3) లైపేజ్ (4) ట్రిప్సిన్

52. ఆరోగ్యంగా ఉన్న మానవునిలో ఎర్ర రక్త కణాలు, తెల్ల రక్త కణాల మధ్య ఉండాల్సిన నిష్పత్తి ఎంత?
(1) 1:1000 (2) 1:600 (3) 6000:1 (4) 1:5000

53. మొక్కలపై దాడి చేసే వైరస్‌లను ఏమంటారు?
(1) జూఫేజ్ (2) రాపేజ్
(3) జథిపేజ్ (4) ఫైటోపేజ్

54. పిల్లి, ఆవు, గేదె వంటి జంతువుల కళ్ళు రాత్రిపూట మెరుస్తూ ఉండటానికి కారణము ఏమిటి?
(1) రెటీనా బాగా వృద్ధిచెంది ఉండుట వలన
(2) రెటీనాలో రాడ్‌ల కంటే కోన్‌లు బాగా వృద్ధిచెంది ఉండుట వలన
(3) రెటీనాలో కోన్‌ల కంటే రాడ్‌లు బాగా వృద్ధిచెంది ఉండుట వలన
(4) రెటీనాకు వెలుపల టపేటమ్ లుసిడమ్ ఉండుట వలన

55. మానవుని ప్రేగులో సహజీవిగా నివసించు బ్యాక్టీరియా పేరు ఏమిటి?
(1) ఎశ్చరిషియాకోలై (2) ఎనిమల్‌క్యూల్
(3) కోలైక్యూల్ (4) షియాక్యూల్

56. ద్రవీకృత పెట్రోలియం వాయువు (LPG)లో అధికంగా ఏ వాయువు ఉంటుంది?
(1) మీథేన్ (2) ఎసిటిలీన్
(3) బ్యూటేన్ (4) ఆక్టేన్

57. విద్యుత్ విశ్లేషణ ప్రక్రియలో ఆనోడ్ దగ్గర జరిగేది ఏమిటి?
(1) పరిక్షేపణం (2) ఆక్సీకరణం
(3) క్షయకరణం (4) పరిక్షేపణం మరియు ఆక్సీకరణం

**Rough Work**

58. నేలలో నైట్రోజన్ లోపమువల్ల కలిగే నష్టము

(1) మొక్కలు పుష్పించడం, పళ్లు పండడము నిరోధించబడుతుంది

(2) మొక్కల పెరుగుదలను నిరోధించి, ఆకులు పసుపు పచ్చగా మారును

(3) ఆకులు మందంగా తయారౌతాయి

(4) విత్తనాలు మొలకెత్తకుండా చేయును

---

59. సముద్ర అంతర్భాగంలో ప్రయాణించేవారు శ్వాస తీసుకోవడంకోసం క్రింది వాయువుల మిశ్రమాన్ని వాడతారు.

(1) ఆక్సిజన్, కార్బన్‌డయాక్సైడ్‌ల మిశ్రమం (2) హైడ్రోజన్, ఆక్సిజన్‌ల మిశ్రమం

(3) ఆక్సిజన్, నైట్రోజన్‌ల మిశ్రమం (4) ఆక్సిజన్, హీలియంల మిశ్రమం

---

60. ఈ క్రింది వానిలో కర్పూరాన్ని సులభంగా సుద్ధి చేసే ప్రక్రియ ఏది?

(1) ఉత్పతనం (2) స్వేధనం

(3) స్పటికీకరణం (4) వడపోత

---

## అర్థమెటిక్ ఎబిలిటీ

61. అర్థ సంవత్సరానికి ఒకసారి లెక్కగట్టే పద్ధతిలో సంవత్సరానికి 10% వడ్డీ రేటుతో రూ. 6,000/- మీద ఒక సంవత్సరానికి అంతమయ్యే చక్రవడ్డీకి, అదే మొత్తానికి అదే రేటుతో ఒక సంవత్సరానికి అయ్యే సరళ వడ్డీకి మధ్య ఉన్న వ్యత్యాసమెంత?

(1) రూ.44 (2) రూ.66 (3) రూ.15 (4) రూ.25

---

62. 8,000 రూపాయలను 10 శాతం రేటుతో బారువడ్డీకి ఇవ్వగా, 3 సంవత్సరముల తరువాత ఎంత మొత్తం అవుతుంది?

(1) రూ.10,200 (2) రూ.8,240 (3) రూ.10,040 (4) రూ.10,400

---

63. 75 రూపాయలకు ఎంత శాతం కలిపితే 90 రూపాయలు అవుతుంది?

(1) 10 (2) 15 (3) 20 (4) 30

---

**Rough Work**

D

64. ఒక మనిషి ఒక నిర్ధిష్ట దూరమును గంటకు 20 కి.మీ. వేగముతో ప్రయాణించెను. తిరుగు ప్రయాణములో గంటకు 30 కి.మీ. వేగముతో ప్రయాణించి తొలి స్థానమునకు చేరుకొనెను. అయితే మొత్తము ప్రయాణములో అతని యొక్క సరాసరి వేగమెంత?

(1) 25 కి.మీ./గం. (2) 22 కి.మీ./గం. (3) 24 కి.మీ./గం. (4) 26 కి.మీ./గం.

---

65. ఒక రైలు హైదరాబాదులో ఉదయం 6 గంటలకు బయలుదేరి, విజయవాడకు ఉదయం 10 గంటలకు చేరును. ఇంకొక రైలు విజయవాడలో ఉదయం 8 గంటలకు బయలుదేరి హైదరాబాదుకు ఉదయం 11.30కు చేరును. అయితే ఆ రెండు రైళ్ళు ఏ టైమ్ వద్ద ఒకదానికి ఒకటి కలుస్తాయి.

(1) ఉదయం 9.26 (2) ఉదయం 9 (3) ఉదయం 8.30 (4) ఉదయం 8.56

---

66. Bతో పోలిస్తే A రెండు రెట్లు వేగంగా నడువగలడు మరియు Cతో పోలిస్తే B మూడు రెట్లు వేగంగా నడువగలడు. ఒక ప్రయాణానికి Cకి పట్టిన సమయము 42 నిముషములు అయితే, Aకి ఎంత సమయము పట్టును?

(1) 14 నిమిషాలు (2) 32 నిమిషాలు (3) 63 నిమిషాలు (4) 7 నిమిషాలు

---

67. నలుగురు పురుషులు మరియు ఆరుగురు స్త్రీలు ఒక పనిని 8 రోజులలో చేయగలరు. అదే పనిని ముగ్గురు పురుషులు మరియు ఏడుగురు స్త్రీలు కలిసి 10 రోజులలో చేయగలరు. అయితే 10 మంది స్త్రీలు ఎన్ని రోజులలో పూర్తి చేయగలరు?

(1) 40 రోజులు (2) 44 రోజులు (3) 36 రోజులు (4) 42 రోజులు

---

68. ఒక పనిలో ¾వ భాగాన్ని A అనే వ్యక్తి 12 రోజులలో చేయగలడు. $^1/_8$వ భాగాన్ని ఆ వ్యక్తి ఎన్ని రోజులలో చేయగలడు?

(1) 3 రోజులు (2) 2 రోజులు (3) 4 రోజులు (4) 5 రోజులు

---

69. ఒక పట్టణ ప్రస్తుత జనాభా 35000. పురుషుల జనాభా 6%, స్త్రీల జనాభా 4% పెరిగితే, ఆ పట్టణ జనాభా 36760 అవుతుంది. ప్రస్తుతం ఆ పట్టణ స్త్రీల జనాభా ఎంత?

(1) 20000 (2) 18000 (3) 17000 (4) 19000

---

70. P ఒక ఇంటిని రూ.10000కు కొని Qకి 10 శాతం లాభానికి అమ్మెను. తరువాత Q అదే ఇంటిని Pకి 10 శాతం నష్టానికి అమ్మెను. అయినచో మొత్తము మీద P యొక్క లాభము ఎంత?

(1) రూ.1,000/- (2) రూ.1,100/- (3) రూ.2,000/- (4) లాభం లేదు నష్టం లేదు

---

**Rough Work**

D

71. ఒక దీర్ఘ చతురస్రం యొక్క పొడవును 50 శాతం పెంచి, వెడల్పును 30 శాతం తగ్గించిన, ఆ దీర్ఘ చతురస్రం వైశాల్యములో వచ్చు మార్పు ఎంత శాతం?
(1) 10 శాతం తగ్గుదల (2) 5 శాతం తగ్గుదల
(3) 3.5 శాతం పెరుగుదల (4) 2 శాతం పెరుగుదల

---

72. ఒక కళాశాల ఎన్నికల్లో మొత్తం ఓట్లలో 40 శాతం పొందిన అభ్యర్థి 160 ఓట్ల తేడాతో అతని ప్రత్యర్థి చేతిలో ఓడిపోయాడు. కాలేజీలో వేయబడిన మొత్తం ఓట్లు ఎన్ని?
(1) 800 (2) 900 (3) 1000 (4) 1200

---

73. ఒక లంబకోణ త్రిభుజము యొక్క కర్ణము 5 మీ. దాని భూమి 4 మీ. అయిన, ఆ త్రిభుజము ఎత్తు మరియు వైశాల్యము వరసగా
(1) 3 మీ. 6 చ.మీ. (2) 6 మీ. 12 చ.మీ. (3) 7 మీ. 14 చ.మీ. (4) 6.2 మీ. 12.4 చ.మీ.

---

74. ఏ కనిష్ఠ సంఖ్యను తీసివేసిన 3030 ఖచ్చిత వర్గమగును?
(1) 5 (2) 6 (3) 8 (4) 15

---

75. దశాంశ భిన్నముగా 3·5%ను వ్రాయుము
(1) 3·50 (2) 0·0035 (3) 0·35 (4) 0·035

---

76. ఈ క్రిందివానిలో 3,29,720 అనే సంఖ్య దేనిచే శేషము లేకుండా భాగింపబడుతుంది?
(1) 6 (2) 3 (3) 4 (4) 7

---

77. 525 రూపాయలను 5:2 నిష్పత్తిలో విభజించండి.
(1) 375:150 (2) 150:375 (3) 275:250 (4) 250:275

---

78. పై భుజం, క్రింది భుజం సమాంతరంగా ఉండి, ప్రక్క భుజాలు అసమాంతరంగా ఉంటే ఆ ఆకారాన్ని ఏమంటారు?
(1) త్రిభుజం (2) చతురస్రం
(3) ట్రెపీజియం (4) దీర్ఘ చతురస్రం

---

79. రెండు సంఖ్యల మధ్య నిష్పత్తి 9:5 మరియు ఆ సంఖ్యల మొత్తం 224. ఆ సంఖ్యలేవి?
(1) 100 మరియు 124 (2) 144 మరియు 80
(3) 150 మరియు 74 (4) 200 మరియు 24

---

**Rough Work**

80. నాలుగు గడియారాలు 18, 24, 40, 60 నిముషాల వ్యవధిలో వరసగా మ్రోగుతాయి. ఆ నాలుగు గడియారాలు ఉదయం 5 గంటలకు ఒకేసారిగా మ్రోగితే, తిరిగి అన్నీ ఒకేసారి ఎన్ని గంటలకు మ్రోగుతాయి?
(1) ఉదయం 11 గంటలకు (2) మధ్యాహ్నం 1 గంటకు
(3) మధ్యాహ్నం 2 గంటలకు (4) సాయంత్రం 5 గంటలకు

81. ఏ గరిష్ఠ సంఖ్యచే 1356, 1868, 2764 లను భాగించిన ప్రతిసారీ శేషం 12 వస్తుంది?
(1) 64 (2) 124 (3) 156 (4) 260

82. ఒక పట్టకము 28 సెం.మీ., 96 సెం.మీ. కర్ణాలు గల రాంబస్ ఆకారములో ఉన్నది. దాని ఎత్తు 32 సెం.మీ. అయితే దాని ఘనపరిమాణం ఎంత?
(1) 21504 ఘ.సెం.మీ. (2) 43008 ఘ.సెం.మీ.
(3) 34008 ఘ.సెం.మీ. (4) 12504 ఘ.సెం.మీ.

83. 3:4 నిష్పత్తిలో ఉన్న రెండు సంఖ్యల మొత్తం 70 అయితే వాటి వర్గాల మధ్య భేదం ఎంత?
(1) 2500 (2) 1800 (3) 1100 (4) 700

84. ఒక తండ్రీ కొడుకుల వయస్సుల నిష్పత్తి 2:1, 15 సంవత్సరాల అనంతరం వారి వయస్సుల నిష్పత్తి 3:2 అయిన నేటి నుంచి 20 సంవత్సరాల తరువాత తండ్రి వయస్సు ఎంత?
(1) 55 (2) 60 (3) 50 (4) 45

85. ఒక తరగతిలో ప్రథమ స్థానం సంపాదించిన విద్యార్థి మార్కులు 67 మరియు చివరి స్థానం తెచ్చుకున్న విద్యార్థి మార్కులు 32. అయితే కొన్ని పొరపాట్ల వలన వీటిని 76 మరియు 23గా వ్రాసిరి. అయినచో ఆ తరగతి సరాసరి మార్కులలో వచ్చే మార్పు ఎంత?
(1) 9 మార్కులు తగ్గును
(2) 9 మార్కులు పెరుగును
(3) ఎటువంటి మార్పులేదు
(4) క్లాసులోని మొత్తం విద్యార్థుల సంఖ్య తెలియదు. కావున ప్రశ్నకు జవాబు కనుగొనడం సాధ్యపడదు

86. 3 సంవత్సరాల క్రితం A మరియు Bల సరాసరి వయస్సు 18 సంవత్సరాలు అయి, వారితో C కలిసిన ఇప్పుడు వారి సరాసరి వయస్సు 22 సంవత్సరాలు అయినచో C ప్రస్తుత వయస్సెంత?
(1) 24 సంవత్సరాలు (2) 27 సంవత్సరాలు (3) 28 సంవత్సరాలు (4) 30 సంవత్సరాలు

Rough Work

87. ఒక బ్యాట్స్‌మెన్ 16 ఇన్నింగుల వరకు కొన్ని సగటు పరుగులు కలిగి ఉన్నాడు, మరియు ఇతను 17వ ఇన్నింగ్‌లో 87 పరుగులు చేసెను. దీని ద్వారా అతని సరాసరి 3 పరుగులు పెరిగెను. అయితే 17వ ఇన్నింగ్స్ తరువాత అతని సరాసరి ఎంత?

(1) 39 (2) 36 (3) 40 (4) 37

---

88. A, B, Cలు వరుసగా 28,000, 22,000 మరియు 18,000 రూపాయలను పెట్టుబడిపెట్టి ఒక వ్యాపారాన్ని ప్రారంభించారు. వారిలో A వ్యాపార లావాదేవీలను పర్యవేక్షించడం వలన, వచ్చే మొత్తము లాభంలో 15 శాతాన్ని అతనికి జీతంగా ఇవ్వాలని ఒప్పందము కుదుర్చుకున్నారు. వ్యాపారంలో వచ్చిన వార్షిక లాభం 40,000 రూపాయలు అయిన Bకి వచ్చే వాటా ఎంతో కనుగొనండి.

(1) రూ.14,000 (2) రూ.11,000 (3) రూ.16,000 (4) రూ.15,000

---

89. X, Y, Zలు 2:3:5 నిష్పత్తిలో పెట్టుబడులు పెట్టారు. వారి పెట్టుబడుల కాలపరిమితుల నిష్పత్తి 4:5:6 అయినచో, వారి లాభాల నిష్పత్తిని కనుగొనండి.

(1) 8:10:20 (2) 8:15:30 (3) 3:5:15 (4) 9:20:40

---

90. ఒక చతురస్రం చుట్టు కొలత 280 మీటర్లు. దాని వైశాల్యాన్ని కనుగొనుము.

(1) 140 చ.మీ. (2) 1400 చ.మీ. (3) 4900 చ.మీ. (4) 70 చ.మీ.

---

## లాజికల్ స్కిల్స్

91. Y అను అతను ఉత్తర దిక్కునకు 30 మీటర్ల దూరము వెళ్ళి ఎడమ వైపుకు 50 మీటర్లు వెళ్ళెను. మరలా అక్కడి నుండి ఎడమ వైపుకు తిరిగి 30 మీటర్లు వెళ్ళెను. Y తన యథాస్థానమునకు వెళ్ళవలయునన్న అతను ఏ దిశ నుండి ఏ దిశకు ఎన్ని మీటర్ల దూరం వెళ్ళాలో కనుగొనండి.

(1) ఉత్తర దిశ నుండి దక్షిణ దిశకు 30 మీటర్లు

(2) పశ్చిమ దిశ నుండి తూర్పు దిశకు 50 మీటర్లు

(3) దక్షిణ దిశ నుండి ఉత్తర దిశకు 30 మీటర్లు

(4) తూర్పు దిశ నుండి పశ్చిమ దిశకు 50 మీటర్లు

---

**Rough Work**

92. భారత స్వాతంత్ర్యదినోత్సవం 1996లో శుక్రవారము అయితే 2000 సంవత్సరంలో ఏ వారము అవుతుంది?
(1) బుధవారం (2) గురువారం (3) శుక్రవారం (4) ఆదివారం

93. B = 2, D = 4, F = 6, H = 8, J = 10, అయినచో ఈ క్రింది వానిలో సరియైనది ఏది?
(1) K = 12 L = 14 (2) L = 12 N = 14 (3) M = 12 N = 14 (4) I = 12 K = 14

94. ఏకత్వానికి భిన్నత్వంలాంటిదే, స్వార్థానికి................
(1) కలహం (2) పరోపకారం (3) అహంకారం (4) తెలివి

95. ఓ ముసలి వ్యక్తిని చూపిస్తూ అనిల్ ''అతని కుమారుడు నా కుమారునికి బాబాయి'' అని చెప్పినాడు. అయినచో ఆ ముసలి వ్యక్తి అనిల్‌కు ఏమవును?
(1) తాత (2) సోదరుడు (3) బాబాయి (4) తండ్రి

96. ఒక కోడ్‌లో HYDERABAD ని LCHIVEFEH గా రాస్తే ఆ కోడ్‌లో VIJAYAWADA ని ఏ విధంగా రాస్తారు?
(1) ZMNCECAEHA (2) ZMNCCEAEAH (3) ZMNECEAEHE (4) ZNMECEAEHA

97. ఈ క్రింది ఇవ్వబడిన వాటిలో భిన్నంగా ఉన్న దానిని గుర్తింపుము
(1) విద్యార్థి-చదువు (2) కార్మికుడు-శ్రమ
(3) గడ్డపార-వ్యవసాయము (4) వైద్యుడు-చికిత్స

98. ఈ క్రింద ఇవ్వబడిన శ్రేణిలో తదుపరి సంఖ్యను కనుగొనుము
6, 64, 8, 60, 10, 56, 12, ?
(1) 62 (2) 52 (3) 56 (4) 42

99. ఆంగ్ల అక్షరాల శ్రేణిలో R విలువ 4.5 గాను N విలువ 3.5 గాను నిర్దేశింపబడితే Z విలువ ఎంత?
(1) 6.75 (2) 6.5 (3) 6 (4) 15

100. ఒక పరిభాషలో P÷Q అనగా Pకి భార్య Q అని అర్థం, P–Q అనగా P యొక్క సోదరి Q అని అర్థం, P=Q అనగా P యొక్క కొడుకు Q అని అర్థం అయిన L÷M=Nలో Lకి N ఏమవుతాడు?
(1) భర్త (2) కొడుకు (3) సోదరుడు (4) తండ్రి

**Rough Work**